పత్రికా ప్రకటన

## ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన మూడో రోజునే పనులు ప్రారంభం

## విశాఖ వ్యాలి రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలి

వియంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు

వియంఆర్డిఏ, డిసెంబర్ 31: విశాఖ వ్యాలి రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని వియంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు తెలిపారు. మంగళవారం రహదారి పనులను పూజ చేసి కమిషనర్ కోటేశ్వర రావు తో కలసి రహదారి పనులను ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన మూడో రోజునే పనులు ప్రారంభించామని, త్వరగా పూర్తి చేయాలని ఈ రహదారి ప్రారంభానికి ముఖ్యమంత్రిగార్ని ఆహ్వానిస్తామని అధికారులకు, గుత్తేదారుకు సూచించారు.

ఎన్.హెచ్. 16 నుండి బీచ్ రోడ్ వరకు 1.60 కి.మీ. పొడవుగాల రహదారిని రూ.5.93 కోట్ల తో 60 అడుగుల వెడల్పు గల రోడ్కు పరిపాలనాపరమైన అనుమతులు ఆగష్టు నెలలోనే వచ్చాయి. రోడ్ విస్తరణ వల్ల నష్టబోతున్న విశాఖ వ్యాలి స్కూల్ తరగతి గదుల నిర్మాణానికి రూ. 144 లక్షలు, టాయ్లెట్ల నిర్మాణానికి 39 లక్షలు, జువనైల్ హోం, ఫుడ్ క్రాఫ్ట్ ఇన్స్టిట్యూట్ గదుల కట్టడానికి 58.50 లక్షలు ఖర్చు చేయడం జరుగుతోందని, మొత్తంగా రహదారి, నష్టపరిహార పనులకు మొత్తం రూ. 834.50 లక్షల రూపాయలు ఖర్చు తో ఈ రహదారిని వియంఆర్డిఏ ద్వారా చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసిన మిగిలిన పనులను కూడ త్వరలో ప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమం లో ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఈ ఈ మురళీకృష్ణ, డి.ఈ.శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు .

వియంఆర్డిఏ కమిషనర్ కోటేశ్వర రావు